# ఐఎన్‌టియుసి - సదస్సు కరపత్రం ఆవిష్కరణ

**ఎమ్మెల్యే బాలు నాయక్:**



**దేవరకొండ మార్చి 13( మహాప్రభ**

దేవరకొండ లోని ఎమ్మెల్యే క్యాంపస్ లో ఏప్రిల్ 4న ఐ ఎన్ టి యు సి నియోజకవర్గాలు సదస్సు నిర్వహించుటకు ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదగా కరపత్రం ఆవిష్కరించారు, సదస్సును జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, కార్యదర్శి నిరంజన్ ఆలీ పిలుపునిచ్చారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సైదాచారి, మురళీకృష్ణ, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ 7, వ. వార్డులో పరిశుభ్రత కార్యక్రమం


**కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్,**



**దేవరకొండ మార్చి 13( మహాప్రభ )**

దేవరకొండ లోని ఏడవ వార్డులో శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్ పాల్గొని మున్సిపాల్ సిబ్బందితో డ్రైనేజీలు, మురికి కాలువలు, వేరుకపోయినా చెత్తను తొలగించారు, అనంతరం వార్డులోని ప్రజలతో మాట్లాడుతూ మీతో ఉండటం చాలా ఆనందంగా ఉందని, వార్డులో వీధిలైట్ల సమస్యలుగానే డ్రైనేజీ సమస్యలు గాని ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే తెలియపరచి వార్డును అన్ని విధాలుగా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, ఆయనతో వార్డులోని ప్రజలు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

# దాసరి వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి



**దేవరకొండ మార్చి 13( మహాప్రభ )**

దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం జి.పి రెడ్డి గార్డెన్స్ లో తీదేడు గ్రామానికి చెందిన దాసరి పద్మ వెంకటయ్య గార్ల కుమార్తె అనూష జయ ప్రకాష్ గార్ల నిశ్చితార్థ వేడుక లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్ లు కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ శాఖ మార్కట్ మాజీ డైరెక్టర్ దాసరి తిరుపతయ్య,పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్రు రామారావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,కాయితి బచ్చిరెడ్డి,మద్రు శ్రీనివాసరావు,మద్రు సురెందర్ రావు,జూలురి శ్రీధర్,శివర్ల పర్వతాలు,మాదగోని కృష్ణ గౌడ్, బొడ్డు యాదగిరి,రెడ్డి పరమేష్,దాసరి ముత్తయ్య,రమావత్ మాంత్య నాయక్,వీరమల్ల జగదీష్,మెరిక శంకరయ్య,ఉడుత శంకరయ్య,రాశిక పాండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చక్కని హన్మంతు గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ మార్చి 13( మహాప్రభ )**

దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని కిష్టారాయిన్ పల్లి గ్రామానికి చెందిన చక్కని హన్మంతు మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో చక్కని హన్మంతు గారి భౌతిక కాయనికి పూలమాల వేసి, నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ నర్సింహా రెడ్డి (దోతి రెడ్డి),సర్పంచులు సంతోషి రమేష్,శ్రీను, ఉప సర్పంచ్ మంజుల యాదగిరి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటయ్య, మాజీ సర్పంచ్ రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో పెద్దమ్మ జాతర బోనాల ఊరేగింపు కార్యక్రమం



**రామాయంపేట- 13 మార్చి ( మహాప్రభ )**

రామాయంపేట పట్టణంలో ఈరోజు కల్యాణోత్సవానికి హాజరైన. మైనంపల్లి హనుమంతరావు. లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్. తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాయంత్రం బోనాల ఊరేగింపు ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి వద్దకు భారీగా తరలి వెళ్లాయి. ఈ యొక్క కార్యక్రమాన్ని ముదిరాజ్ పెద్దమనుషులు మరియు సభ్యులు విజయవంతంగా ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. దీనికి ముదిరాజ్ పెద్దమనుషులు మరియు సభ్యులు అందరు సహకారంతో ఘనంగా బోనాలు తరలి వెళ్లాయి. అలాగే ఈరోజు ఈరోజు ఒగ్గు కథ కాలక్షేపం కార్యక్రమం కూడా నిర్వహించారు

# నియోజకవర్గ అభివృద్ధిలో తగ్గేదే లేదు అంటున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**-తుంబురు రోడ్డు భూమిపూజ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**-హెచ్ పి వి వ్యాక్సిన్ తో క్యాన్సర్ కు చెక్ : ఎమ్మెల్యే**



**మార్చ్ 13 (సత్యవేడు) మహాప్రభ**

తన సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తగ్గేదే లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం నారాయణవనం మండలం తుంబూరు చేరుకొని రూ.35 లక్షలతో కొత్తగా నిర్మించనున్న తారురోడ్డు కు భూమి పూజ చేశారు. అనంతరం తుంబూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నేత సుబ్రమణ్యం ను ఎమ్మెల్యే పరామర్శించి, త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. తదుపరి నారాయణవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చేగుంటలో పేకాటపై పోలీసుల దాడి

**-పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు,**
**-రూ.57,830నగదు, 3 ఫోన్లు స్వాధీనం**
**-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.**




**మెదక్ జిల్లా – మార్చి 13 ( మహాప్రభ**

మెదక్: చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.57,830 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడుగుల అరుణ్, కేదారి చంద్రం, చిట్టం వెంకటేష్, పరా ప్రవీణ్, గోపాటి పెంటయ్య, మచ్చు శ్రీకాంత్‌లను పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై చేగుంట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# సామాజికవేత్త శ్రీనివాస్ గౌడ్ అరెస్ట్




**దేవరకొండ మార్చి 13( మహాప్రభ )**

శుక్రవారం ఉదయం సామాజికవేత్త, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు, బీసీ, జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమానికి వెళ్లవద్దని ఆయనను అరెస్టు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తక్షణమే ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా నిరుద్యోగులుగా ఉండి ఉద్యోగాల కోసం వేచి చూడకుండా ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# తూప్రాన్‌లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



**తూప్రాన్, మార్చి 13 ( మహాప్రభ )**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 16 వార్డుల్లో నీటి నిల్వలను తొలగించడం, పరిసరాల శుభ్రత, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నోడల్ అధికారి విశ్వనాథ్‌రాజ్, వార్డు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పలు వార్డులను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించిన నోడల్ అధికారి, అమలు విధానాన్ని ప్రశంసిస్తూ మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందిని అభినందించారు. అనంతరం పట్టణ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలని సూచించారు.

